విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

9న పద్మశాలీయ విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉపకార వేతనాలు

విశాలాంధ్ర-గుంటూరు : పద్మశాలీయ సామాజిక విద్యార్థులకు ఈ నెల 9వ తేదిన ఉదయం 9 గంటలకు స్థానిక గుజ్జనగుండ్ల ప్రకట కోటయ్య భవనం ప్రాంగణంలో 21వ సంవత్సరం ఉచితంగా నోటు పుస్తకాలు, స్కూలు బ్యాగులు, ఉపకార వేతనాలు, మెరిట్ అవార్డుల పంపిణీ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం చిన వీరయ్య, పడవల రఘురాంలు ఒక ప్రకటనలో తెలిపారు. హైస్కూలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్‌లలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరికి మెరిట్ పారితోషకం అలాగే ఎంసెట్లో మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు సాధించిన నలుగురుకి ప్రైజ్ మనీ ఇవ్వబడుతుందని తెలిపారు. 4వ తేది లోగా అభ్యర్థులు తమ దరఖాస్తులు ప్రగడ కోటయ్య భవనం, సంక్షేమ సంఘ కార్యాలయానికి పంపాలని కోరారు. వివరాలకు 93981 04944, 97000 22573 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లి : మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు జన్మదినం సందర్భంగా శనివారం తాడేపల్లి (ఎస్టీ కాలనీ) యానాది కాలనీలో దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 217 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డాక్టర్ బొల్లా హాసిని, డాక్టర్ శ్రీ సత్య హర్షిత, సిబ్బంది, వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ మాసోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డా॥ షేక్ బిబి జాన్ ఆధ్వర్యంలో మాసోత్సవ ర్యాలి జరిగింది. ఫైలేరియా యూనిట్లతో కలిసి ఫ్లేకార్డ్స్ గురించి పట్టణంలో ర్యాలి కొనసాగింది. కరపత్రాలు పంచుతూ ముఖ్య సెంటర్లలో ఆ వ్యాధిని గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణల గురించి అవగాహన కల్పించాలని ప్రచారంలో చెప్పారు. ప్రాథమిక దశలోనే చికిత్స చేయించుకుంటే సులభంగా నయమవుతుందన్నారు. తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించాలని తద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని చెప్పారు. ఈ మాసోత్సవాలు జులై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతియేటా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రమణి, సునీత, శిరీష, ధనలక్ష్మి, బండారు మల్లేశ్వరారవు, దీపాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి దారా దాసు జన్మదినం సందర్భంగా శనివారం తాడేపల్లి సాయిబాబా గుడి ఎదురుగా నివాసం ఉంటున్న కుటుంబాల చిన్నారులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మండవ గోపాలరావు, కాటం అంజిరెడ్డి, దామర్ల దుర్గారావు, చాంద్ బాషా, ఢిల్లీ రామారావు, పీటర్ పాల్, గోలి శౌరి పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వై.కిరణ్‌ను వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా డాక్టర్స్ డేను పురస్కరించుకుని సూపరింటెండెంట్‌కు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు డాక్టర్ జానీ, సుజాత, డాక్టర్ నాగుర్ భాష తదితరులు పాల్గొన్నారు.

వైద్యునికి సన్మానం

విశాలాంధ్ర-మంగళగిరి: మండలంలోని కాజా యుపిహెచ్‌సి వైద్యులు డాక్టర్ హేమంత్‌ను డాక్టర్స్ డే సందర్భంగా మంగళగిరి ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిసి రాయ్ జన్మదిన సందర్భంగా జరుగుతున్న డాక్టర్స్ డే కార్యక్రమాన్ని కాజా - చినకాకాని యుపిహెచ్‌సి వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్‌తో పాటు సెక్రటరీ ఎ.జయరాజు, జాయింట్ సెక్రటరీ ఎం.నాగేశ్వర రావు, సూపర్వైజర్ లాజర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వాలను దిగ్బంధిస్తాం..

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దిగ్బంధిస్తామని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని పాత మంగళగిరి పద్మశాలి కళ్యాణ మండపంలో రామనాథం పూర్ణచంద్రరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే చేనేత డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కూడా అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రికి అందించామన్నారు. చేనేత మంత్రికి చేనేతల డిమాండ్లు ఏవైతే ఉన్నావో వాటిని ఆమోదించవలసిందిగా కోరాలని ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా వినతిపత్రాన్ని గవర్నర్ ద్వారా అందించాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. చేనేతల సమస్యలను, డిమాండ్లను పూర్తిగా పరిష్కరించేంతవరకూ ధర్నా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. చేనేతలు ఆకలి చావులతో ఆత్మ హత్యలు అర్ధాకలితో పనులు లేక ఎన్నో రకాలుగా నాన్న అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాలు ఏవో అరకొర విదిలించటం తప్ప సంపూర్ణ పరిష్కారాన్ని అందించే పరిస్థితుల్లో లేకపోవడంతో ఉద్యమాన్ని కొనసాగించాలని సమావేశంలో తీర్మానం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేతలందరినీ సమీకరించుకొని చేనేత కేంద్రమైన చీరాలలో సెప్టెంబర్ నెలలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరపాలని ఈ సమావేశంలో తీర్మానించామన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో చేనేత ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి చేనేత కార్మికుల సమ స్యలు అదేవిధంగా సహకార సంఘాల సమస్యలు మొత్తం కూడా పరిష్కారం చేయడానికి ఐక్య ఉద్యమం చేయడానికి చేనేతలందరూ కలిసి రావా లన్నారు. ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు రామనాథం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వ్యవ సాయం తర్వాత అతిపెద్ద రంగమైన చేనేత రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవటం లేదని అన్నారు. సెప్టెంబర్ నెలలో చీరాలలో జరిగే భారీ బహిరంగ సభ భారీ ప్రదర్శను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహ నరావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, కట్ట శివ దుర్గారావు, కన్నయ్య, కూరపాటి కోటేశ్వరరావు, కాకు మాను ఫ్రాన్సిస్, వీర నాగేశ్వరరావు, డోకుపర్తి రామా రావు, వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల బాలాజీ, మురు గుడు సత్యనారాయణ, దామర్ల కుబేరస్వామి పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతకు పెద్దపీట: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లోని సుశృత హాలులో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖకు నాడు-నేడు కింద రూ.16వేల కోట్లు కేటాయించారన్నారు. ఆసుపత్రికి రూ.500 కోట్లు కేటాయించారని, ఇందులో రూ.40 కోట్ల ఖర్చు పెడుతున్నామన్నారు. ఎంసీహెచ్ నిర్మాణం చేపట్టెందుకు జింఖానా చేస్తున్న కృషి మరువలేమని, గతంలో ఈ నిర్మాణం ఆటకెక్కినప్పుడు తను స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించలసిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. దీంతో వెంటనే రంగంలో దిగి జింఖానా ప్రతినిధులతో చర్చించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకుని వస్తున్నామని, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ రోగుల భద్రత, భరోసా ఇస్తోందన్నారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యం కోసం కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతోందని, నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డి అడిక్షన్ సెంటర్ కు నియమితులైన వారికీ మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేశారు. తొలుత డాక్టర్స్ డే సందర్భంగా రోగులకు మంత్రి పండ్లు అందజేశారు. జనరల్ మెడిసిన్ విభాగంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా జ్యోతి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ రఘు, ఎన్ఆర్ఐ పొదిల ప్రసాద్, నాట్కో వైస్ ప్రెసిడెంట్ సదాశివ రావు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి-సంక్షేమ యజ్ఞంలో రవీంద్రనాద్ చురుకైన పాత్ర

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసే కార్యకర్తలకు న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుందేమో కానీ...అన్యాయం మాత్రం జరగదని, అందుకు బందా రవీంద్రనాథ్‌కు దక్కిన అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పదవే ప్రత్యక్ష నిదర్శనమని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికైన బందా రవీంద్రనాథ్ అభినందన సభ స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి కార్యాలయంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, మేయర్ మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి రవీంద్రనాద్ కృషి చాలా ప్రత్యేకమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ పరిషత్ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, డిప్యూటీ మేయర్ సజీల, డాక్టర్ జవహర్, వేము శ్రీనివాస్, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

నూతన హంగులతో 'జోస్ అలూక్కాస్' పునఃప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా మంచి డిజైన్లు, క్వాలిటీ ఆభరణాలు అందిస్తున్న జోస్ అలుక్కాస్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేట 4వ లైనులో ఆధునిక హంగులతో రినోవేషన్ అయిన 'జోస్ అలూక్కాస్' జ్యూవెలరీ షోరూంను అఖండ ఫేం కీర్తన, బిగ్‌బాస్ ఫేం ఇనయా సుల్తానలతో కలిసి ఎమ్మెల్యే గిరిధర్ శనివారం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా షోరూంలో వివిధ రకాల డిజైన్లతో కూడిన బంగారు, వెండి ఆభరణాలను తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జోస్ అలూక్కాస్ యాజమాన్యం రానున్న రోజుల్లో మరిన్ని నూతన బ్రాంచీలు నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఈ జోస్ అలూక్కాస్ ఎండీ పాల్ అలూక్కాస్, రీజనల్ మేనేజర్ లినో జాన్, షోరూం మేనేజర్ వినోద్, అసిస్టెంట్ మేనేజర్ శివ, షోరూం పీఆర్వో షేక్.బాబు తదితరులు ఉన్నారు.

మున్నంగిలో డెంగ్యూ నివారణ ర్యాలీ

విశాలాంధ్ర-కొల్లిపర : మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక ప్రారంభించారు. డెంగ్యూ వ్యాధి ఒకరినుంచి ఇంకొకరికి ఆడఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి ఎంతో ప్రమాదకరమైనదని, ప్రాథమికదశలో చికిత్స అందించినట్లయితే సులభంగా నయం చేయవచ్చన్నారు. డెంగ్యూ వ్యాధిలో డెంగ్యూఫీవర్, హేమరేజ్, షాక్ సింద్రోమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించవచ్చునని తెలిపారు. ఈ వ్యాధి వ్యాపింపచేసే ఆడఏడిస్ దోమలు మంచినీటిలో గుడ్లు పెట్టి తమ సంతతిని అభివృద్ధి చేసుకుంటాయని, ఇవి ఎక్కువగా పగటిసమయంలో కుట్టుతాయని, కనుక ప్రజలు శరీరం పూర్తిగా వస్త్రధారణ ధరించుటవలన దోమకాటు నుంచి తప్పించుకోవచ్చునని తెనాలి ఇన్‌చార్జ్ సహాయ మలేరియాధికారి వంగల పున్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సమాజ అధికారిణి దాసరస్వరూప రాణి, ఎంపీహెచ్‌ఈవోలు వంగర బుజ్జిబాబు, తుమ్మా నాగరాజు, హెల్త్ విజిటర్ బెజ్జం దవనం, శావలి ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ రాచకొండ నాగమల్లేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ కళ్యాణి, షేక్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయం

విశాలాంధ్ర-మేడికొండూరు: ఎవరికైనా సంక్షేమం అందకుండా ఉంటే తలుపు తట్టి వారికి సంక్షేమాన్ని అందించేదే జగనన్న సురక్ష కార్యక్రమం అని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం వరగాని గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తూ ఏ ఒక్కరు కూడా మాకు పథకం అందలేదు అని చెప్పకుండా ఉండేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: విద్యార్థులు జీఎస్టీ పట్ల అవగాహన పెంచుకోవాలని జీఎస్టీ కమిషనర్ సాదు నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్లో ఇన్వెస్టర్స్ డే సందర్భంగా ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై ఒకటో తేదీ డాక్టర్స్ డే కాకుండా జీఎస్టి రోజు కూడా అన్నారు. విద్యార్థులతో కలిసి మాట్లాడటం చాలా సంతోషంగా ఉందన్నారు. గీతాంజలి కరస్పాండెంట్ రమాదేవి మాట్లాడుతూ జీఎస్టి దే సందర్భంగా జీఎస్టీ కమిషనర్ మన గీతాంజలి స్కూల్‌కి విచ్చేయడం, గీతాంజలి స్కూల్ ఆరవ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఈమనిలో డెంగ్యూ నివారణ మాసోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-దుగ్గిరాల : డెంగ్యూ వ్యాధి ఒకరి నుంచి ఇంకొకరికి ఆడఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని వైద్యులు తెలిపారు. డెంగ్యూవ్యాధి ఎంతో ప్రమాదకరమైనదని, ప్రాథమిక దశలో చికిత్స అందించినట్లయితే సులభంగా నయం చేయవచ్చని అన్నారు. డెంగ్యూ వ్యాధిలో డెంగ్యూఫీవర్, హేమరేజ్, షాక్ సింద్రోమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించవచ్చునని వైద్యాధికారి తెలిపారు. ఇవి ఎక్కువగా పగటి సమయంలో కుట్టుతాయని, ప్రజలు శరీరం పూర్తిగా వస్త్రధారణ ధరించుట వలన దోమకాటు నుంచి తప్పించుకోవచ్చునని తెనాలి ఇన్‌చార్జ్ సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి తెలిపారు. ఆయుష్ డాక్టర్ బాలకృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ కె.వందనాదేవి, ఎంపీహెచ్ఎస్ ముక్కాల వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి శ్రీనివాసరావు, జొన్నకూటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక జిన్నా టవర్ సెంటర్‌లో అత్యాధునిక, విశాలమైన ప్రాంగణంలో నూతనంగా నెలకొల్పిన సౌత్ ఇండియా షాపింగ్ 31వ షోరూమ్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీ తార, సీతారామం ఫేం మృణాల్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, స్థానిక కార్పొరేటర్ ఖాజా మోహిద్దీన్ చిస్టీ, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, హాజరయ్యారు. షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేష్ సీర్ల మాట్లాడుతూ షాపింగ్ మాల్ ఏపీ తెలంగాణతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించబోతుందని తెలిపారు. డైరెక్టర్లు అభినయ్, రాకేశ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాలు

విశాలాంధ్ర-తెనాలి : నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాలు శనివారం జరిగాయి. తెనాలి 36,37 వార్డు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన క్యాంపును శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. విశేషంగా ప్రజలు హాజరయ్యారు. కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్లను దరఖాస్తు చేసిన అర్హులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ సిపి ప్రభుత్వం ప్రజ లకు ఎన్నో సౌకర్యాలను సమకూర్చుతున్నారని వాటిని అందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని తన పర్యటనలో ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ఇతరులు ప్రభుత్వంపై చేస్తున్న అవాస్తవాలను ఎవరూ నమ్మవద్దని ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం చేసినన్ని కార్యక్రమాలు గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీం, కమీషనర్ జశ్వంతరావు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో డాక్టర్స్ డేని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో డాక్టర్లు ఉత్సవాలు జరుపుకున్నారు. డాక్టర్స్‌డే ప్రత్యేకతను వివరించి వారు ఆయా సమావేశాల్లో జరిగిన సభల్లో వివరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, డాక్టర్స్‌ను సన్మానించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డాక్టర్లను అభినందిస్తూ సంస్థ సన్మానం నిర్వహించారు. ఈ సభకు ముమ్మనేని భానుమతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు అప్రమత్తంగా ఉండి ఎంతో మందికి ప్రాణదానం చేస్తున్నారని ఈ డాక్టర్స్ డే సందర్భంగా వారిని సన్మానించుకోవడం మన బాధ్యత అని చెప్పారు. డాక్టర్లు ఆనందోత్సాహంతో వారికి జరిగిన సత్కారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. హ్యాపి హాస్పటల్ వారు కేక్ కట్‌చేసి డాక్టర్లను అభినందించారు. డా॥ఉప్పలపాటి నారాయణస్వామి, డా॥మహేష్, డా॥ఉప్పలపాటి పావని ప్రియాంక, డా॥ నరేంద్ర, డా॥ఈపూరు శ్రీకాంత్, డా॥ శిల్ప, డా॥అరుణ్‌తేజ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉదయభాస్కర్, నందకుమార్, జానకి, సాంబయ్య, పూజిత, సత్యనారాయణ, రెడ్‌క్రాస్ కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేర్ వెల్‌లో అత్యాధునిక వైద్య సేవలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరంలో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ అందరి మన్నలను పొందిన హాస్పిటల్ కేర్‌వెల్ హాస్పిటల్ అని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్.నాగూర్ బాషా అన్నారు. మొదటి వార్షికోత్సవం, వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక గుంటూరువారితోటలో ఉన్న కేర్‌వెల్ హాస్పిటల్ నందు ఉచిత ఓపీ సేవలు, అన్ని రకాల వైద్య పరీక్షలుపై శనివారం ప్రత్యేక రాయితీ ఇచ్చినట్లు చెప్పారు. గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ముఖ్యంగా గ్యాస్ట్రో ఎంటరాలజికి సంబంధించిన వ్యాధులకు అత్యాధునిక పరికరాలు, అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖరీదుకే అందించినట్లు పేర్కొన్నారు. కేర్‌వెల్ నందు కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీకి సంబంధించిన ప్రముఖ వైద్యులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రముఖ డాక్టర్లచే లివర్ అండ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎముకలు, కీళ్ల మార్పిడి సేవలు, చెవి, ముక్కు గొంతుకు సంబంధించిన వైద్య సేవలను గుంటూరు, ఆ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేర్‌వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్.గౌస్ బాషా వెల్లడించారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
H.M.O.P. No. 247 / 2021
Between:
Kola Chinmaya Lakshmi ...Petitioner
and
Kola Rama Lingeswara Rao ...Respondent
To,
Kola Rama Lingeswara Rao,S/o.Venkateswarlu, Door No. 19-1-12/4, Lakshmi Mansion, Flat No. 2, Opp.Saibaba Temple, Tenali.
పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిస్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పైకోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.19-7-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥ 10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరఫు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 19-07-2023.
రావూరి దయాకిరణ్, పిటీషనర్ తరపు అడ్వకేట్
తెనాలి. సెల్: 9985842882

పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌ఈవో తెనాలి లూర్థురాజు అన్నారు. స్థానిక సెయింట్ ఫాల్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో మలేరియా మాసోత్సవ ముగింపు సభ శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లూర్థురాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమ తెరలు వినియోగించి దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని మురికి వాడల్లో నివాస ప్రజలకు వైద్య సిబ్బంది పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు చైతన్యం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిలవ ఉండకుండా చూడాలని గాబులు, తొట్లు, కుండలు, ఫ్రిజ్‌లు, వాడి పడవేసిన కొబ్బరి బొండాలలో నీళ్ళు నిలవ ఉండటం కారణంగా మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయని తెలియజేయాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ అబ్దుల్ రహమాన్, ఎంఎల్‌హెచ్‌పిలు మసూద్, అమృత, ఫిరంగిపురం సెక్టార్ హెచ్.వి. ఖాజాబీ, ఎఎన్‌యం లావణ్య, ఎంపిహెచ్‌ఎ విజయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అతి వేగం ప్రమాదాలకు మూల కారణమని రోడ్ ప్రమాదాల నివారణ ప్రమాద సంకేతాలను వాహనదారులు పాదచారులు గుర్తించి ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని ఫిరంగిపురం ఎస్.ఐ లక్ష్మీనారాయణరెడ్డి కోరారు. మండలంలో గుంటూరు-కర్నూల్ రహదారిపై ప్రమాదాలు జరగకుండా గుంటూరు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సూచనల మేరకు రోడ్లు భవనాల శాఖ సిబ్బంది, ఫిరంగిపురం పోలీసు సిబ్బంది సహకారంతో మండల పరిధిలోని జోసిల్ కంపెనీ, మల్కా చెరువు, వేములూరిపాడు కాలువ, మండల కేంద్రమైన ఫిరంగిపురం దీనాపూర్ కళాశాల, విజయదుర్గమ్మ అమ్మవారి గుడి, నుదురుపాడు, మేరికపూడి తరుచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల్లో మలుపుల వద్ద ప్రమాదపు సంకేతాల గుర్తుల ఎరుపు రంగు స్టడ్ పోల్స్‌ను అమర్చామని వాహనదారులు ప్రమాదాల నుంచి కాపాడు కోవల్సిన అవసరం ఉందని యస్.ఐ శనివారం చెప్పారు. రోడ్ ప్రమాదాలు హెచ్చరిక బోర్డులు, జీబ్రా గుర్తులు పొందు పరిచామని భద్రతా నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఎయస్.ఐ. శ్రీనివాసరావు, వర్కర్‌లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
నాక్లయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరు సిటీ,విద్యానగర్ 1వ లైను, డోర్.నెం.4-5-29/38/3 కాపురస్తులు గుండవునేని రాజారావు గారి కుమారుడు నాగరాజు గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని దిటో గ్రామ కాపురస్తులు గుండవునేని సుబ్బాయమ్మ గారి వద్ద నుండి ది.18-07-2016న దఖలు దస్తావేజు నెం.4157/2016 యస్.ఆర్.ఓ. కొరిటిపాడు ద్వారా దఖలుపొంది సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తి గుండపనేని సుబ్బాయమ్మగారికి వీలునామా రీత్యా సంక్రమించినదని సదరు ఆస్తికి ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేవని తెలిపి, సదరు ఆస్తిలో కొంత తన పెద్ద కుమార్తె అయిన దళవాయి నాగమల్లేశ్వరికి చ.గ.213లను దఖలు ద.నెం.4207/2003 యస్.ఆర్.ఓ.గుంటూరుగా రిజిష్టరు చేసిన దరిమిలా మిగిలిన ఆస్తిని పై దఖలు దస్తావేజు 4157/2016 రీత్యా గుండవునేని నాగరాజు గారికి దఖలుచేసిన దరిమిలా సంక్రమించి సర్వ హక్కులతో అనుభవించుచున్నానని చెప్పి నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో నిష్కేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.
షెడ్యూలు: గుంటూరు డి॥, కొరిటిపాడు సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి కొరిటిపాడు గ్రామ డి.నెం.47 రీ-సర్వే దాఖలా డి.నెం.47/1, డోర్.నెం.4-5-29/38/3 అసెస్మెంట్ నెం.34801 చ.గ.222.6లు స్థలము అందులోని 3 అంతస్తుల డాబా ఇంటికి హద్దులు. తూర్పు: తమ్మా సాంబిరెడ్డి, శ్రీనివాసరెడ్డి వగైరాల ఆస్తి హద్దు, అ.56.7లు, దక్షిణం:పణుకూరి గోవిందమ్మగారు పిచ్చయ్యగారికి విక్రయించిన ఆస్తిహద్దు, అ.34లు, పడమర: దళవాయి నాగ మల్లేశ్వరి గారి ఆస్తిహద్దు, అ.56.7లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు హద్దు, అ.30లు.
సాంబెలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ. తేది: 30-06-2023

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001
బంగారు ఆభరణముల వేలం ప్రకటన
కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,
ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.
బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :
గుంటూరు జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎన్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి. ఫోన్ : 0863-2356700. తేది : 12-07-2023 సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.
చెరుకుపల్లి: 12042 12129 12131 12144 12163 12168 12244 12247 12255 12270 12307 12308 12412 12513 12534 12551 12554 12561 12575 12600 12613 12682 12813 12935 12936 12942 12947 12951 12959 12969 13003 13005 13010 13026 13027 13040 13060 13073 13087 13092 13094 13105 13109 13112 13129 13133 13137 13158 13165 13178 13186 13189 13195 13196 13203 13229 13232 13244 13259 13261 13268 13276 13287 13294 13314 13317 13320 13328 13333 13346 13381 13383 13397 13398 13404 13414 13423 13429 13432 13443 13447 13453 13461 13462 13463 13479 13492 13493 13509 13511 13513 13528 13534 13540 13542 13548 13558 13560 13572 13577 13606 13623 13631 13632 13635 13637 13643 13649 13670 13675 13681 13690 13713 13716 13721 13742 13789 13803 13838 13962 14050 14092 14124 14130 14131 14132 14142 14150 14153 14163 14165 14204 14235 14241 14261 14265 14270 14271 14281 14283 14290 14292 14312 14364 14382 14384 14390 14397 14451 14455 14480 14485 14491 14503 14511 14514 14524 14548 14552 14560 14561 14565 14592. చిలకలూరిపేట: 7645 8474 8477 8499 8643 8740 8782 8869 8881 9060 9061 9076 9082 9092 9094 9098 9113 9146 9151 9155 9157 9162 9197 9206 9209 9243 9286 9287 9351 9353 9404 9405 9415 9416 9421 9438 9439 9486 9487 9488 9493 9501 9509 9517 9521 9525 9532 9546 9548 9556 9572 9586 9597 9600 9635 9647 9660 9661 9668 9670 9671 9679 9680 9682 9687 9689 9690 9701 9710 9713 9722 9723 9732 9733 9735 9745 9753 9756 9757 9765 9768 9786 9799 9805 9814 9815 9819 9827 9828 9829 9834 9839 9842 9940 9953 9978 9987 10025 10162 10274 10298 10370 10389 10422 10442 10452 10477 10478 10518 10522 10553. గుంటూరు: 14141 14184 14290 15061 15181 15434 15736 15779 15824 15928 15944 15985 15986 15988 16029 16091 16169 16224 16229 16277 16288 16346 16401 16432 16443 16490 16542 16611 16661 16676 16693 16737 16741 16815 16822 16824 16852 16990 17033 17051 17064 17075 17144 17184 17185 17204. పిడుగురాళ్ళ: 8631 8651 8655 8669 8679 8704 8705 8713 8715 8774 8780 8792 8823 8826 8831 8859 8868 8887 8904 8906 8916 8917 8918 8920 8931 8942 8982 8990 9000 9003 9028 9030 9033 9039 9045 9061 9067 9069 9072 9075 9078 9096 9147 9159 9165 9166 9179 9181 9187 9191 9196 9201 9232 9239 9244 9248 9250 9251 9256 9265 9267 9270 9271 9375 9416 9512 9538 9550 9575 9598 9692 9769 9778 9798 9816 9838. రేపల్లె: 2566 7084 7085 7666 7773 7874 7919 8074 8282 8291 8337 8363 8379 8421 8443 8445 8451 8456 8467 8482 8520 8538 8544 8549 8578 8580 8686 8701 8713 8748 8802 8828 8833 8836 8856 8858 8875 8885 8913 8919 8925 8938 8942 8959 8970 8976 8981 9002 9011 9030 9106 9147 9190 9195 9198 9199 9225 9262 9270 9282 9292 9293 9299 9315 9344 9345 9363 9375 9388 9410 9417 9419 9431 9439 9454 9475 9490 9491 9492. సత్తెనపల్లి: 6243 6435 6788 7086 7130 7154 7157 7165 7178 7179 7183 7186 7188 7208 7214 7218 7245 7276 7277 7282 7321 7327 7330 7345 7350 7367 7402 7410 7425 7430 7432 7433 7438 7441 7453 7461 7486 7501 7508 7604 7660 7697 7736 7791 7807 7842 7854 7863 7879 7891 7908 7942. తెనాలి: 2896 2914 2960 2968 3002 3034 3068 8497 8618 8666 8679 8836 8851 8916 9002 9012 9022 9036 9051 9060 9076 9109 9110 9125 9151 9171 9184 9185 9215 9225 9248 9257 9258 9259 9312 9317 9337 9343 9380 9382 9426 9446 9473 9492 9495 9515 9516 9540 9553 9577 9628 9632. వినుకొండ : 9007 9019 9109 9230 9257 9671 9755 9781 9784 9794 9900 9915 9942 9945 9964 9966 9969 10017 10025 10027 10094 10122 10127 10181 10212 10231 10279 10281 10299 10365 10477 10614 10659 10677 10679 10681 10687 10693 10697 10698 10701 10703 10708 10709 10713 10715 10716 10717 10725 10728 10731 10732 10737 10741 10743 10751 10753 10757 10760 10763 10765 10770 10771 10784 10813 10819 10829 10841 10843 10844 10845 10855 10864 10874 10875 10876 10878 10879 10885 10886 10888 10892 10896 10905 10908 10911 10915 10958 10961 10963 10975 10976 10977 10989 11002 11003 11018 11020 11028 11044 11067 11071 11079 11085 11110 11111 11114 11117 11119 11121 11140 11145 11146 11149 11167 11178 11185 11186 11188 11189 11191 11200 11215 11223 11228 11230 11269 11273 11275 11277 11279 11289 11296 11314 11322 11331 11339 11345 11348 11351 11355 11368 11392 11394 11408 11418 11437 11438 11442 11460 11467 11476 11480 11483 11496 11511 11525 11526 11528 11532 11536 11539 11542 11543 11547 11552 11553 11568 11569 11570 11579 11592 11595 11602 11604 11612 11615 11617 11626 11627 11628 11630 11636 11638 11641 11643 11645 11696 11744 11806 11892 12004 12231 12244 12276 12278 12319 12333 12338 12389 12429 12431 12453 12470 12507 12516 12539 12541 12546 12579 12591 12600 12602 12603 12606.
నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, టి రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనివేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 11-07-2023వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456
తేది: 02-07-2023 విజయవాడ. అథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

పార్టీల రాజకీయ విన్యాసాలను కట్టడిచేద్దాం

జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-దాచేపల్లి : నేడు దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ విన్యాసాలపై పార్టీలకు సరైన బుద్ధి చెబుదామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపురం మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ రెండు రోజుల పాటు జరుగుతున్న క్రియాశీల కార్యకర్తల రాజ కీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు శనివారం, ఆదివారం నిర్వహిస్తారని ప్రతి కార్యకర్త హజరై విజయవంతం చేయాలని కోరారు. చమురు ధరలు తగ్గిపోయిన నేడు దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య ప్రజలు ఎలా జీవించాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను ఆదుకోవాల్సింది పోయి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలపై భారాలు పెంచి, ఆ సొమ్మును పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు దోచి పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ విధానం మరింత వేగంగా ప్రజలపై తన దోపిడీని పెంచిందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు వెన్నెముక లేదని పూర్తిగా కేంద్రానికి సాగిల పడుతున్నాయని, ప్రజలపై భారాలు పెరుగుతున్నా తమకేమీ పట్టనట్టు ఒకరి మీద ఒకరు వ్యక్తిగత విమర్శలు, దాడులు చేసుకుంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల సాని రామారావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి కోమెరా వెంకట్రావు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేముల వెంకటరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం అందితేనే ఓటేయ్యమని చెప్పే ధైర్యం జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మీకు సంక్షేమం అందితేనే నాకు ఓటేయమని ధైర్యంగా చెప్పగలుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్‌లో జరిగిన 'మేనిఫెస్టో అంటే జగన్' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణంరాజు, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. దేవులపల్లి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్రంలో ఇందిరమ్మ నినదించిన గరీబి హఠావో, టీడీపీ ప్రతిపాదించిన సమాజమే దేవాలయం అనే నినాదాలు పేద వర్గాలను మార్చలేకపోయాయ న్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేదల స్థితిగతులు మెరుగుపడుతున్నాయనేది సత్యమన్నారు. గెలుపొందిన వెంటనే వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను తొలగించిన ఘనత తెలుగుదేశం పార్టీదని విమర్శించారు. చివరి పేదవాడు కూడా గౌరవనీయమైన జీవనం అందించాలనే ధ్యేయంతో జగన్ పనిచేస్తున్నార న్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సంప్ర దాయ రాజకీయాల స్థానంలో భిన్న రాజకీయాలు నిర్వహిస్తూ సాహసోపేతమైన, సంస్కరణలతో కూడిన విప్లవాత్మకమైన మార్పులతో సుపరిపాల అందిస్తున్న ఘనత జగన్‌మోహన్ రెడ్డిదని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని వివరించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. మేనిఫెస్టోల ప్రాముఖ్యతను, ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని వివరించేందుకే ఈ చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అంబటి వివరించారు. తొలుత వీవీఎస్ కృష్ణంరాజు రూపొందించిన రాష్ట్ర అభివృద్ధి నివేదిక పోస్టర్లను ఆవిష్కరించారు. న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాల కల్పనకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-దుర్గి : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దే శంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగ నన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టా రని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. మండల పరిధిలోని అడిగొప్పల సచివాలయం-1లో జగనన్న సురక్ష సర్టిఫికేట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. అనంతరం పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్, మాచర్ల నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీరామచంద్రమూర్తి మాట్లా డుతూ అర్హులైన పథకాలు అందని వారిని గుర్తించటం, 11 రకాల సర్టిఫికే ట్లను ఉచితంగా అందించటమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమ న్నారు. ఈ సందర్భంగా 95 సర్టిఫికేట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదా రులకు ఉచితంగా అందజేశారు. తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణి, సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మశ్రీనివాసరావు, సెక్రటరీ హాఫీజుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి భరోసా

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : టీడీపీ ప్రభుత్వం భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చేపట్టిన బస్సుయాత్ర కార్యక్రమంలో ప్రమాదవశాత్తు వేడి వేడి కుర్మా దేక్షాలో పడి మరణించిన యరగాని కొటేశ్వరరావు కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు నేను గ్యారెంటీ అని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భరోసా కల్పించారు. శనివారం బ్రహ్మణపల్లిలోని వారి గృహంలో కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందిం చారు. అనంతరం వారితో మాట్లాడుతూ కోటేశ్వరరావు ఇద్దరు మనవళ్లకు ఉచితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కింద చదువు చెప్పించటంతో పాటు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సొంత ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు.

రాజకీయ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాడు జిల్లాలోని నియోజక టవర్గ, మండల స్థాయి శాఖ కార్యదర్శుల స్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు జూలై 1,2 తారీకుల్లో దాచేపల్లి గ్రామంలో కీర్తిశేషులు మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్లో జరుగుతున్నాయి. కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం నుండి సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో దాచేపల్లి గ్రామానికి శనివారం ఉదయం తరలి వెళ్లారు. ఈ సంద ర్భంగా వినుకొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, మల్లికార్జున రావు అధిక సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

విశాలాంధ్ర-దుర్గి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి చోట మొక్కలు నాటాలని టెరిటోరిఎం టీడీహెచ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గోడె ప్రసాద్ కోరారు. శనివారం పల్నాడు జిల్లాలోని రాజానగర్, దుర్గి, మాచర్ల గ్రామాల్లో ఆయన పర్యటించి సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్‌ను నిషేదించాలని, పిల్లలను చదివించుకోవాలని సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ సెంటర్ తల్లిదండ్రులకు, యువతీ యువకులకు సూచించారు. హెచ్‌టీసీ సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమిన్ కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. మానవునికి, మొక్కలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. మనిషి మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఇంటా బయట పెరటి తోటలను పెంచుకోవటానికి, విత్తనాలు, మొక్కలను తమ సంస్థ ద్వారా అందిస్తామన్నారు. వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మీరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల క్లస్టర్ కోఆర్డినేటర్ కోట యోహాను, టీచర్లు వీవీ నాగలక్ష్మి, కె.శైలజ, సిహెచ్ జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు : శుక్రవారం రాత్రి బహిరభూమికని వెళ్లిన వ్యక్తి విద్యుద్ఘాతంతో మరణించినట్లు మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు యడ్లపాడు ఎస్ఐ పైడి రాంబాబు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఫిరంగిపురం మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన దాసరి పీటర్ పాల్(36) శుక్రవారం రాత్రి 7.40లకు బహిర్భూమికని యడ్లపాడు మండలం కొండవీడు గ్రామం వైపు వెళ్లాడు. ఇంటికి తిరిగి రావడం ఆలస్యమవటం, ఫోన్ ఎత్తకపోవటంతో విచారిస్తున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన కురగంటి రత్నరాజు కొండవీడు వైపు నుంచి వస్తూ గ్రామశివారులో తెగిపడిన విద్యుత్ వైరు కాలికి తగలడంతో పీటర్ అక్కడే మృతి చెందాడని, అదేసమయంలో విద్యుత్ పోల్ వద్ద పెద్ద శబ్దం వచ్చినట్లు వివరించారు. వెంటనే తన బంధువులను తీసుకొని అక్కడికి వెళ్లి చూసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తగిన న్యాయం చేయాలని అంజమ్మ కోరారు. కాగా మృతుడికి 11, 12 సంవత్సరాల పిల్లలు కలరు. మృతుడు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆదివారం పెదకాకాని శంకరకంటి ఆస్పత్రి, గుంటూరు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరము నిర్వహించబడుతుందని రోటరీ క్లబ్ సభ్యులు పడాల జగన్మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగే ఈ కంటి వైద్యశిబిరములో కంటిపరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ వైద్యశిబిరమును వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకోని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర గ్రామస్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

అగస్టు 31 వరకు చేపల వేట నిషేదం

విశాలాంధ్ర-బెల్లంకొండ: కృష్ణనదిలో చేపలు మత్స్యకారులకు విలువైన సంపదని, పల్నాడు జిల్లా కృష్ణా నదిలో మత్స్య సంపద అభివృద్ధిలో భాగంగా చేపల వేటను జిల్లా అధికారి ఎస్.సంజీవరావు ఆదేశాల మేరకు జిల్లాలోని జలాశయాల్లో జులై ఒకటో తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు నిలుపుదల చేయాలని మత్స్య సహాయక పర్యవేక్షకురాలు జి.భాగ్యలత, గ్రామ మత్స్యశాఖ సహాయకురాలు వై. పావని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధన అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలని వారు కోరారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: అర్హులైన ప్రతి గడప తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మున్సిపల్ కమిషనర్ డిఈ వెంకయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగ. వార్డు వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని సంక్షేమ పథకాల దరఖాస్తు పూర్తి చేసి సంక్షేమ పథకాలు అందజేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు అన్ని రకాల లబ్ధి పొందుతున్నారని అలాగే. ప్రజా సమస్యలు తెలుసుకున్న వారే ప్రజాప్రతినిధులుగా సమాజంలో గుర్తింపు పొందుతారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే అధికారులు నిస్వార్థంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దొంగ ఓట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నాలుగేళ్లలో పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి. స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా. ఎంపీపీ పగడాల వెంకట్రామిరెడ్డి. వైస్ చైర్మన్ గాబ్రియేలు. కౌన్సిలర్లు. రెడ్డి నాగ పద్మ. ఎం ఎస్ కె భాష. కౌన్సిలర్లు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు. వార్డు వాలంటీర్లు. సచివాలయ ఉద్యోగులు. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యుత్ షాకుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నకంచెర్ల గ్రామంలో శనివారం చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిన్నకంచెర్ల ఎస్సీ కాలనీకి చెందిన సల్లూరి జ్యోతిర్మయుడు (16) గత మే నెల 28వ తేదీన చిన్నకంచెర్ల పొలిమేర సమీపంలోని మామిడి తోటలో స్నేహితులతో కలసి కాయలు కోస్తుండగా చెట్టు కొమ్మల మధ్య నున్న కరెంటు తీగలు తగిలి విద్యుత్ షాకుకు గురయ్యాడు. కుటుంబసభ్యులు వినుకొండ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

జ్యోతిర్మయుడికి బ్రెయిన్ దెబ్బతినడంతో రెండుసార్లు తలకు ఆపరేషన్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రైవేటు ఆసుపత్రిలో ఖర్చులు భరిం చలేక జ్యోతిర్మయుడుని 10రోజుల క్రితం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పిం చారు. ప్రభుత్వాసుపత్రికి తరలించిన రెండు రోజులకే జ్వరం రావడంతో క్రమేణా శరీరావయాలన్నీ దెబ్బతిని మృత్యువుతో పోరాడుతూ జ్యోతిర్మయుడు శనివారం మృతి చెందాడు. జ్యోతిర్మయుడు తండ్రి ఆటో నడుపుతూ, తల్లి వ్యవసాయ పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మృతుడు ఇటీవల 10వ తరగతి పరీక్షలు పాసయ్యాడు. మృతునికి ఒక చెల్లెలు ఉంది. జ్యోతిర్మయుడు మరణవార్త వినగానే ఎస్సీ కాలనీలో విషాదఛాయలు అలుముకొన్నాయి. మృతదేహానికి ఆదివారం జీజీహెచ్‌లో పోస్టమర్టం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి చేపల వేట నిషేదం

విశాలాంధ్ర-అమరావతి : జిల్లాలోని జలాశయాల్లో నేటి నుంచి ఆగస్టు 31వ తేది వరకు చేపల వేటను నిషేధిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అమరావతి మండలంలోని కృష్ణా నది తీర ప్రాంతాల్లోని మత్స్యకారులకు వేట నిషేధిస్తున్నట్లు అమరావతి మండలంలోని మత్స్యశాఖ పర్యవేక్షకులు జి.భాగ్యలత, గ్రామ మత్స్య సహాయకులు డి.శ్రీనివాసరావు, పి.శివకుమారిలు మండల అభివృద్ధి అధికారిణి సమక్షంలో ప్రకటన విడుదల చేశారు. జలాశయాల్లో మత్స్యసంపద అభివృద్ధికి, చేపల సంతానోత్పత్తి కాలంగా భావించి ప్రభుత్వం మత్స్యకారులకు కృష్ణానదిలో వేటను నిషేదించడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాగు భూములకు హక్కులు కల్పించరూ...

విశాలాంధ్ర-శావల్యాపురం: వందేళ్ళుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని మండలంలోని కనమర్లపూడి గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ షేక్ జాన్ సైదులు కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చిన తహసీల్దార్‌ని శనివారం రైతులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ కనమర్లపూడి రెవెన్యూ పరిధిలోని 33ఎకరాల చిన్నచెరువు భూములను ప్రభుత్వం గతంలో ఇండియన్ ఆర్మీ విభాగంలోని జవానులకు కేటాయించి పట్టాలను సమర్పించిందని, తరువాత జవానులు ఆ భూములను అమ్ముకొనగా ప్రభుత్వం వాటిని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేసి కొన్న రైతులకు హక్కులు కల్పించిందని, అదే క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ఆ భూములను క్రయ, విక్రయాలు నిర్వహించి పట్టాదారు పాసు పుస్తకాలను పొందారని తెలిపారు. చివరిసారిగా 2005 సంవత్సరంలో కూడా ఆయా భూములకు ప్రభుత్వం నుండి రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. కానీ రీసర్వే ప్రక్రియలో భాగంగా అదే భూములను సర్వే సిబ్బంది కొలతలు వేయకపోగా అవి జవానులకు ప్రభుత్వం సమర్పించిన భూములని, వాటిని క్రయ, విక్రయాలు జరిపేందుకు వీలు లేదని తేల్చి చెపుతున్నారని తహసీల్దార్‌తో చెప్పి వాపోయారు. ఆక్రమణదారుల నుండి ఆయా భూములను విడిపించాలని కోరారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకొంటామని తహసీల్దార్ తెలిపారు.

ధ్రువీకరణ పత్రాల మంజూరు

విశాలాంధ్ర-కారంపూడి : మండలంలోని చిన్నగార్లపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురజాల డివిజనల్ రెవిన్యూ అధికారి కె.ఆద్దయ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా అర్జీదారులకు 126 ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేశారు. 159 సర్వీస్‌లకు సంబంధించి టోకెన్లను వలంటీర్ లాగిన్ ద్వారా రిజిస్టర్ చేయగా అందులో 126 సర్వీస్‌లను సచివాలయ ఉద్యోగుల లాగిన్‌లో నమోదు చేసి ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీరామచంద్రమూర్తి, మండల ప్రత్యేక అధికారి జోసఫ్ కుమార్, తహశీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాహశీల్దార్ కీర్తి సుధా స్రవంతి, ఈవోపీఆర్డి సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఎలక్ట్రికల్ ఏఈ కోటేశ్వరరావు, ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లకు సత్కారం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ లయన్ మిత్రులు అధ్యక్షుడు లయన్ మంచికంటి వెంకటేశ్వరరావు నేతృత్వంలో సత్తెనపల్లిలోని కొందరు ప్రముఖ వైద్యులను సత్కరించారు. ప్రముఖ వైద్యులు కరోనా సమయంలో రోగులకు ఎంతో సేవ చేసిన సంజన హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.శ్రీధర్, డాక్టర్ ఫణిప్రశాంతి దంపతులను రాధాకృష్ణ నర్సింగ్ హోం వైద్యురాలు పి.అరుణకుమారి, డాక్టర్ ఎ.నాగరాజారెడ్డి, డాక్టర్ వీవీఆర్‌కే కృష్ణమాచార్యులు, దంత వైద్యులు డాక్టర్ నరసింహారావుని సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సీనియర్ సభ్యులు కంబాల వెంకటేశ్వరరావు, తవిటి భావనారాయణ, వీవీఆర్ కృష్ణమాచార్యులు రాజశేఖర్ పాల్గొన్నారు.

తాపీ వర్కర్స్ యూనియన్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ కార్మికులంతా యూనియన్ బలోపేతానికి పాటుపడాలని ఆ సంఘం అధ్యక్షులు గాజుల చెన్నయ్య కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సమావేశానికి ఆయన హాజరయ్యారు. గాజుల చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి కార్మికుడు యూనియన్ సభ్యత్వం పొంది ఉండాలని, సభ్యత్వం ఉన్న కార్మికునికి మాత్రమే యూనియన్ అందించే ప్రత్యేక పథకాలు వర్తిస్తాయన్నారు. కార్మికులు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులకు ఇప్పటివరకు అందిస్తున్న ఆర్థిక సహాయం రూ.5 వేలకు గాను దానిని రూ.7 వేలకు, పెళ్లి కానుకగా ఇస్తున్న రూ.3 వేలను రూ.5 వేలుగా, విధి నిర్వహణలో ఎవరైనా గాయపడితే అందిస్తున్న రూ.2 వేలను రూ.5 వేల వరకూ పెంచుతూ కమిటీ తీర్మానం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. చల్లా నాగేశ్వరరావు, బత్తిన వెంకటేశ్వర్లు, బత్తుల కోటేశ్వరరావు, షేక్ మౌలాలి, మక్కెన శ్రీను, గొట్టిముక్కల రామదాసు, తురకా సతీష్, కోమటి శ్రీను, బత్తుల మల్లయ్య, వేముల తిమ్మరాజు, పగడాల సుధాకర్, బత్తుల వెంకటస్వామి, ఉప్పుతోళ్ల అంజి, బత్తిన శ్రీనివాసరావు, షేక్ బాషా, విష్ణుములకల అప్పారావు, మహంకాళి కొండలు పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: దాడులు, హత్యలు, దమనకాండలు, వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఇచ్చిన పిలుపు మేరకు వినుకొండ మాజీ శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో దళితులకు రక్షణ లేదు, జగన్ నాలుగేళ్ల పాలన దళితుల జీవనానికి నరకయాతనగా మారింది. ఎస్సీ,ఎస్టీల మీద అట్రాసిటీ కేసులు పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం అన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన ఆర్థిక నేరగాడు జగన్ రెడ్డి, దళితుల మేనమామనని చెప్పుకొని కంస మామ లాగా దళితులకు ద్రోహం చేశారు. ఎస్సీ సెల్ నాయకులు తలపెట్టిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఎస్సీ సెల్ టిడిపి ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు జిల్లా టీడీపీ నాయకులు హనుమా నాయక్ అన్నారు. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో 256 మంది దళితులపై దాడులు చేశారని 30 వేల మంది ఎస్సీలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని అన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారని, ఆయనను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తూ పార్టీలోనే కొనసాగిస్తున్నారన్నారు. 33 వేల కోట్ల ఎస్సి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని ఎద్దేవా చేశారు. ప్రశ్నించిన దళిత డాక్టర్లను చిత్రహింసల పాలు చేసి చంపేశారని ఆవేదన చెందారు. దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ జగన్ రెడ్డిని ఓడించకపోతే దళితులకు మనుగడ లేదని దళిత సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమా నాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు గర్నేపూడి ఈశ్వర్రావు, టీడీపీ వినుకొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు, గుంజరి పున్నయ్య, కనకరాజు బొల్లాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు, శిఖా రామయ్య, డి.బాబు, దారివేముల అక్కయ్య, కవలకుంట ఆనంద్ రావు, ఎలిసెట్టి రంగయ్య, దారివేముల దాసు, గుంజరి నాసర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-దుర్గి : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. మండల పరిధిలోని అడిగొప్పల సచివాలయం-1లో జగనన్న సురక్ష సర్టిఫికేట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్, మాచర్ల నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన పథకాలు అందని వారిని గుర్తించటం, 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా అందించటమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా 149 సర్టిఫికేట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.సంజీవరావు, తహశీల్దార్ జి.రమేష్ కుమార్, మండల వ్యవసాయాధికారి అమీర్ రెడ్డి, ఎంపీడీఓ కె.సమతావాణి, సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మ శ్రీనివాసరావు, సెక్రటరీ హాఫీజుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని ముప్పరాజు వారిపాలెం, తలార్లపల్లి గ్రామ సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరికి లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని వెంటనే పరిష్కరించాలన్న సదుద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామ సచివాలయాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులురామయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ బోయపాటి రవిబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రాచారి, తహశీల్దార్ జెట్టి మధుబాబు, మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి షేక్ సుగుణ బేగం, డీటీ అర్జున్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు షేక్ రబ్బాని, చెన్నారావు అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జేసీఎస్ కన్వీనర్‌గా మాగులూరి

విశాలాంధ్ర-పెదకూరపాడు : జగనన్న సచివాలయ సారథుల కన్వీనర్‌గా పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం సర్పంచ్ మాగులూరి అనిల్ కుమార్‌ను వైసీపీ కేంద్ర కార్యాలయం నియామక ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా మాగులూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాలను సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్తానన్నారు. సాంకేతిక లోపాలతో సంక్షేమ పథకాలు అందనివారు జగనన్న సురక్ష గ్రామసభలలో పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాల్లో రాష్ట్రంలోనే ముందుందన్నారు. తన నియామకానికి కృషిచేసిన మండల వైసీపీ నాయకులు ఎమ్మెల్యే శంకరరావు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

పారామెడికల్ కళాశాలకు అనుమతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైద్యరంగంలో ఉద్యోగ ఉపాధి అవకా శాలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అధికంగా వస్తున్న పెదకూరపాడు ప్రాంత విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో కళాశాలను ప్రారంభించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రభావతి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెదకూరపాడులో ఈ విద్యా సంవత్సరం ఇంటర్ అర్హతతో అనస్తీసియా, ల్యాబ్ టెక్‌షియన్, అప్తమలజీ, హెల్త్ అసిస్టెంట్స్ పురుషులు, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ కోర్సులకు అనుమతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కోర్సులో 30 సీట్లు ఉన్నాయన్నారు. పెదకూరపాడు సత్తెనపల్లి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పటల్‌లో క్లినికల్ ట్రైనింగ్ ఇస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్స్ ప్రారంభమైనాయి. ప్రభుత్వ ఉచిత సీట్లు కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. త్వరలో పదవ తరగతి పాసైన వారికి నర్సింగ్ లాబ్ టెక్నీషియన్, వెటర్నరీ కోర్సులలో అడ్మిషన్స్ ఇస్తామన్నారు. పారామెడికల్ బోర్డు కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతిఒక్కరికి విద్యను బోధించే విధంగా క్రమశిక్షణతో ఉండే విధంగా యాజమాన్యం కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వేద కళాశాల చైర్మన్ చింతాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనుమతితో కూడిన పత్రాన్ని కళాశాల యాజమాన్యానికి అందించారని రమేష్ తెలిపారు.

ఆదర్శ రైతు శేషగిరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-అచ్చంపేట : మాదిపాడు గ్రామానికి చెందిన మునగాల శేషగిరిని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి మండల ఆదర్శ రైతుగా ఎంపిక చేసి మాదిపాడు సచివాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శేషగిరికి పూలబోకేలు, ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు. మాదిపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష సభలో వివిధంగా శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు మునగాలను అభినందించారు. మండల స్పెషల్ ఆఫీసర్ మురళి మాట్లాడుతూ శేషగిరి అనుభవాలను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్క రైతు అధిక దిగుబడి ఫలసాయాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించి సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని వైకుంఠపురంలో ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సురక్ష ద్వారా చిన్న చిన్న లోపాలతో అనర్హుల జాబితాలో వాళ్ళందరినీ సర్వే చేసి వారి లోపాలను సవరించి, వారి సమస్యలను, పరిష్కరించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించే కార్యక్రమం అని ఎంపీడీఓ పి.మాధురి అన్నారు. శనివారం మండల పరిధిలోని వైకుంఠపురంలో జరిగిన కార్యాక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే ధ్రువీకరణ పత్రాల కోసం రోజులపాటు తిరగాల్సిన పరిస్థితి నుంచి యంత్రాంగమే నేరుగా ఇంటికి వెళ్లి వారికి ఏం కావాలో తెలుసుకొని, క్యాంపుకు వారిని పిలిపించి గౌరవంగా ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం ఇస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యాక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రజల వినతులను పరిష్కరించి అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిఎల్డిఓ మూలే వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కనమర్లపూడి గ్రామంలో కార్యకామాన్ని శనివారం నిర్వహించారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్ఓ) విజయమ్మ తెలిపారు. పర్చూరు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన గ్రామసభలో విజయమ్మ మాట్లాడుతూ అర్హులకు పథకాలు అందుతా యని, వారికి స్వల్పకాలంలో న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ గ్రామసభలో 212 అర్జీలు అందాయని, వాటిని పరిశీస్తామని తెలిపారు. మండలంలోని ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ జరిగింది. 157 అర్జీలు అందాయని తహశీల్దార్ కె.సంధ్యశ్రీ తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆలీ, డీటీ ఎల్ నాగలక్ష్మి, వైస్ఎంపిపి కోటా ప్రసన్న, కోఆప్షన్ సభ్యులు షేక్ కాలేషావలి, వెల్ఫేర్ అసిస్టెంట్ బిరుదు నాగేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ముప్పాళ్ళ రాఘవయ్య, సర్పంచ్‌లు మల్లా అంజమ్మ, తిరుమలేశ్వరరావు, ఎంపిటీసీ కరిముల్లా, విఆర్ఓలు ఖాసీంవలి, ప్రేమ్‌కుమార్, సుబ్బారావు, గోవిందరెడ్డి, కోటా శ్రీనివాసరావు, మల్లా శ్రీనివాసరావు, తులసి నాగమణి, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్చూరు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు బీజే సునీత, జె.సౌమ్య శ్రీదేవి, స్టాఫ్‌నర్సు ఎం.సంధ్యా రాణి లను దుశ్శాలువాతో సత్కరించారు. వైద్యశాల డైరెక్టర్ మామిడి పాక హరిప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర కీలమైనదని, వారి జీవితాలను రోగుల సేవలకు వినియోగిస్తారని, ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పాటించేలా సూచనలు ఇస్తారని తెలిపారు. కరోనా సమ యంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండ ప్రజలకు సేవలందించిన వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు జన్మనిస్తుంటే వైద్యులు పునర్జన్మ ఇస్తారని మామిడిపాక తెలిపారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు శ్రీరాం వెంకటసుబ్బారావు, పోలిశెట్టి గురుబాబు, కొత్తూరి వెంకటేశ్వరరావు, మామిడిపాక కిరణ్‌కుమార్, కొత్తూరి బుజ్జి, ఊటుకూరి నాగేశ్వరరావు ఉన్నారు.

కనిపించే దేవుళ్లు వైద్యులు

విశాలాంధ్ర-చీరాల: కనిపించే దేవుళ్ళు వైద్యులని, వారిని గౌరవించడం మన బాధ్యతని కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు అన్నారు. శనివారం హాస్పిటల్ ఆవరణలో డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ పొందురి కృష్ణచైతన్యతో కేక్ కట్ చేయించి, డాక్టర్లకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవ చేస్తున్న వైద్యులను గౌరవించడం మనందరి బాధ్యత అన్నారు. లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ, యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్ వి కృష్ణారావు, డాక్టర్ తులసీరామ్, డాక్టర్ చెరుకూరి పింకీ, సీనియర్ ఆత్మలిక్ అసిస్టెంట్ డాక్టర్ కుమార్, తాడివలస సురేష్, గోగులపాటి నారాయణ, రమేష్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు

విశాలాంధ్ర-చీరాల: ప్రజలం దరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వెంటనే మంజూరు చేయాలని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు. శనివారం ఈపురుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలాభివృద్ధి అధికారి నేతాజీ,మునిసిపల్ చైర్మన్ జంజన శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, చీరాల ఆర్బికే చైర్మన్ కావూరి రమణరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు,బిట్రా శ్రీను,ఎస్టీ సెల్ అధ్యక్షులు నలబోతుల రాజ్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు ఆకురాతి పద్మవతి,పాలపర్తి నాగేశ్వరరావు,మాచర్ల ఆంజనేయులు,షేక్ మస్తాన్, షేక్ నూర్ తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- చెరుకుపల్లి: గురు పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం స్థానిక వీర రాఘవపేటలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యదర్శి ది వి రాంబాబు తెలిపారు శనివారం మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి బాబా వారికి అభిషేకాలు అష్టోత్తర సహస్రనామావళి తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు భక్తుల గోత్రనామాలతో పూజలు అనంతరం తీర్థప్రసాదనియోగం జరుగుతుందని ఆయన తెలిపారు

ఉపాధిహామీ పథకం పనుల పరిశీలన

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని ఉపాధిహామీ పథకం పనులును ఆడిట్ బృందం పరిలీస్తుందని శనివారం ప్రకటనలో ఏపీఓ బుల్లయ్య తెలిపారు. ఆడిట్ నివేదికలు అనంతరం ఈనెల 8న శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

జగనన్న సురక్ష ప్రజలకెంతో ప్రయోజనం: మంత్రి

విశాలాంధ్ర-వేమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సురక్ష కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమైనదని మంత్రి మేరుగు నాగార్జున పేర్కొన్నారు. శనివారం వేమూరు మండలంలోని చంపాడు, పెనుమర్రు సచివాలయాల పరిధిలో ప్రారంభించిన సురక్ష కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. సర్పంచ్లు రత్నకుమారి, సుమతీలు సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి అధికారులు అక్కడక్కడే పరిష్కారం చూపిస్తారన్నారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందే తీరును, అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తారు అన్నారు. అనేక సేవలను పూర్తిగా అమలుపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి రుసుము చెల్లించకుండా వీటిని మంజూరు చేయడంతో పాటుగా కుటుంబ సభ్యులు ఏ అధికారి దగ్గరకు వెళ్లకుండా స్వయంగా వారి ఇంటికే సిబ్బంది వెళ్లి సహకరించడం అనేది గతంలో ఏ ప్రభుత్వం నిర్వహించలేదన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి ప్రక్రియ ప్రారంభించలేదని ఇందుకు ఆలోచన చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గాజుల హేమలత, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడుకొండలు, దాది సుబ్బారావు ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజారావు, ఈఓఆర్డి శేఖర్ పంచాయతీల కార్యదర్శులు శ్రీనివాసరావు, గోపాలరావు, సచివాలయాల సిబ్బంది ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-బల్లికురవ : రాష్ట్రంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ఏ కుటుంబం ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని శాపు నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బల్లికురవ అంబడిపూడి గ్రామాలలో జగనన్న సురక్ష క్యాంపులను ఆయన పరిశీలించి పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా 90% పైగా కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా నెల రోజులు పాటు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఇంటింటికి తిరిగి పథకాలు అందని వారిని గుర్తించి అందేలా కృషి చేస్తారన్నారు. చిన్న చిన్న పొరపాట్లు కారణంగా పథకాలు రానీ అర్హులను గుర్తించి వారికి కావలసిన ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందజేసి పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,తాసిల్దార్ కె రవిబాబు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, అంబడిపూడి సర్పంచి ఎం కుసుమ కుమారి, మండల జేసిఎస్ ఇన్చార్జి టి నరేష్,మండల కో ఆప్షన్ సభ్యులు శ్రీనువలీ, దివ్య రామాంజనేయులు, సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య,జూపల్లి రాఘవ రావు, పసల అంజలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో సచివాలయ సర్వేయర్

విశాలాంధ్ర- వేమూరు : గ్రామ సచివాలయ సర్వేయర్ లంచం తీసుకుంటుండగా పక్కా స్కెచ్‌తో అవినీతి అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన శనివారం వేమూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వేమూరు మండలం పెరవలి పాలెం గ్రామ సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్న షేక్ షబ్బీర్ హుస్సేన్ పెరవలి పాలెం గ్రామానికి చెందిన జవ్వాజి రత్తమ్మకు సంబంధించిన పొలం సర్వేకు సంబంధించి లంచం డిమాండ్ చేయటంతో జవాజి రత్తమ్మ కుమారుడు జవ్వాజి వెంకటేశ్వరరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గ్రామంలోని రత్తమ్మకు చెందిన 1.37 సెంట్లు ఉండగా అందులో 1.27 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించారు. మిగిలిన 13 సెంట్ల ఆన్లైన్లో ఎక్కించేందుకు 21వ తేదీన దరఖాస్తు చేసుకోగా 24వ తేదీన సర్వే నిర్వహించారు. అందుకు సంబంధించి పత్రాన్ని అందించేందుకు డిమాండ్ చేయగా రత్తమ్మ కుమారుడు వెంకటేశ్వరరావు అవినీతి శాఖ అధికారులను ఆశ్రయించగా తహశీల్దార్ కార్యాలయం వద్ద 4వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా దాడి చేసి పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీడీ ఎస్పీలు టీవీవీ ప్రతాప్, సత్యానందం తెలిపారు. దాడిలో సీఐలు నాగరాజు, మన్మధరావు, లక్ష్మారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

విశాలాంధ్ర - నిజాంపట్నం : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష కార్యక్రమంతో సంక్షేమ పథకాలు అందనున్నాయని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం మండలంలోని ముత్తుపల్లి, బావాజీపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ముత్తుపల్లిలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని పలువురికి వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారని చెప్పారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు పొందని వారు ఉంటే వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. లబ్ధిదారులకు ఇప్పటికీ 98 శాతం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఇక మిగిలిన రెండు శాతం అర్హులైన లబ్ధిదారులకు ఏ ధ్రువీకరణ పత్రాలు లేకుండా సంక్షేమ పథకాలు పొందలేని వారికి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది నేరుగా ప్రతి ఇంటింటికి సందర్శించి, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చేస్తారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేస్తుందని చెప్పారు .ప్రతి కుటుంబం ఈ సేవలను వినియోగించుకొని నూరు శాతం లబ్ధి పొందాలని తెలియజేశారు. ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, తహశీల్దార్ నెహ్రూ బాబు, ఈవోపీఆర్డీ సునీత, ఎస్ఐ రమేష్, సర్పంచులు పిట్టు లక్ష్మి ఏడుకొండలు రెడ్డి, నజీర్ అహ్మద్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, వైస్ ఎంపీపీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

- ఎస్పీ వకుల్ జిందాల్
- జిల్లాలో నో-యాక్సిడెంట్ డే

విశాలాంధ్ర-రేపల్లె : ద్విచక్ర వాహనదారుల శిరస్సుకు కవచం హెల్మెట్ అని ప్రయాణసమయంలో తప్పని సరిగా ధరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా 72 బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రాన్ ఏరియాలలో నో యాక్సిడెంట్ డే బందోబస్తు నిర్వహించారు, వాహనదారులకు వాహన చోదలకు ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ యొక్క ఆవశ్యకతను వివరించి రోడ్డుభద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రేడియం స్టిక్కర్ అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్ ు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం చోదకుని నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయన్నారు. వాహన చోదకుడు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ నిర్దిష్ట వేగంతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. ఒకవేళ రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాణాపాయం ఉండదన్నారు. అతివేగంతో నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన వాహన వేగాన్ని నియంత్రించలేక ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం సంభవిస్తే ఎక్కువశాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణికుల తలకు గాయాలై మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు శిరస్సుకు హెల్మెట్ ధరించకపోవడమేనన్నారు. కనుక ద్విచక్ర వాహనం పై ప్రయాణించే వారు తప్పనిసరిగా శిరస్సుకు హెల్మెట్ ధరించాలన్నారు. వ్యవసాయ కూలీ పనులకు వెళ్ళు కూలీలు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారన్నారు. దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కనుక పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించుకుంటే వాహనదారునిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - బాపట్ల : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి మున్సిపాలిటీ కాకానిపాలెం సచివాలయం, కొరిశపాడు మండలంలోని మెదరమెట్ల సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం పేద ప్రజలకు 99శాతం సంక్షేమ పథకాలను, సేవలను అందించడం జరిగిందని ఇంకను మిగిలిన ఒక శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రజలు ఏ ఒక్కరూ కూడా సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోకూడదని ప్రభుత్వం డ్రైవ్ మోడ్ లో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన 11రకాల సర్టిఫికెట్లలను సచివాలయాల ద్వారా ఉచితంగా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈరోజు నుండి జులై మాసం చివరి వరకు జగనన్న సంరక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆదాయం, కులం, ఆధార్ కార్డుల మార్పులు తదితర సమస్యల వచ్చే అర్జీలు వెంటనే సచివాలయాలల్లో ప్రజలకు ఎలాంటి ఛార్జి లు లేకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. సచివాలయం పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటిఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందనివారికి అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బాచిన కృష్ణ చైతన్య, అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎస్తేరమ్మ ,అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి శంకర్ నాయక్,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, అద్దంకి తహశీల్దార్ సుబ్బారెడ్డి, కొరిశ పాడు తహశీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని సలకలవీడు గ్రామంలో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జగనన్న సురక్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బండ్లమూడి వెంకటరాజు, సర్పంచ్ మహాలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ దూదేకుల ఖాజామియా, ఎంపీటీసీ రాణమ్మ, జేసీఎస్ కన్వీనర్ టీవీఎస్పీ శర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ని ప్రారంభించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని దర్శి శాసనసభ్యులు అన్నారు. శనివారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఒకటో సచివాలయం దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేశారు. సచివాలయం పరిధిలో రేషన్ కార్డులు, భూమి ఆన్లైన్, పెన్షన్ తొలగింపులపై పలు సమస్యలపై వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రజల సద్విని చేసుకోవాలన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

జగనన్న సురక్ష ద్వారా మీ ఇంటికే ప్రభుత్వం

విశాలాంధ్ర-అద్దంకి : జగనన్న సురక్ష ద్వారా మీ ఇంటి ముంగిటకే ప్రభుత్వ అధికార యంత్రాంగం వచ్చి అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారని కలెక్టర్ పి.రంజిత్ భాషా అన్నారు. అద్దంకి పురపాలక సంఘం పరిధిలోని 1వ సచివాలయం కాకానిపాలెం నందు కమిషనర్ శ్రీనివాసులు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి వివిధ కారణాలతో రానివారికి లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆగస్టులో పథకాలు అందజేస్తారన్నారు. అనంతరం 371మందికి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, డ్వామా పిడి శంకర్ నాయక్, తహశీల్దార్ సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : కుష్టు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కూచినపూడి పీహెచ్సి సూపర్వైజర్ మురళి సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా శనివారం మండలంలోని కళ్ళిఫలం గ్రామంలో అనుమానస్పద కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించే సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా చర్మం రంగు కంటే కొంత తక్కువ రంగు లేదా రాగి రంగు ఉన్న స్పర్శ లేని మచ్చలు, వాచిన నొప్పిగా ఉన్న నరములు, అరిచేతులు కాళ్ల పాదాలు పొడిబారిపోవడం (చెమట పట్టకపోవడం), చేతులు పాదాలు బలహీనంగా ఉండడం లేదా అంగవైకల్యం కలిగి ఉండడం, చేతులు పాదాలు నరాల యందు తిమ్మిర్లు కలిగి ఉండడం, చర్మంపై బుడిపెలు ఉండడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమికంగా కుష్టి వ్యాధి ఉన్నట్లు నిర్ధారించుకోవచ్చునని తెలిపారు. మూఢనమ్మకాలు అపోహాలు విశ్వసించవద్దని, ఎవరికైనా లక్షణాలు ఉంటే వెంటనే సమీప వైద్యశాలలకు వెళ్లి వైద్యులను సంప్రదిస్తే వారు వ్యాధిని గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. తద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అశా వర్కర్లు పాల్గొన్నారు.

అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల అధ్యాపకుడు గాజుల శ్రీనివాసరావుకు కె.ఎల్. యూనివర్సిటీ వారు పి.హెచ్.డి. ప్రధానం చేసినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగ అధ్యాపకుడు గాజుల శ్రీనివాసరావుకు వర్సిటీ, విజయవాడ వారు పి. హెచ్. డి. డిగ్రీ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మోహిదా వేణుగోపాలరావు తెలిపారు. జి.శ్రీనివాసరావు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో కేఎల్ యూనివర్సిటీ డాక్టర్ వి రాజేష్ ఆధ్వర్యంలో న్యూరో ఇమేజింగ్ ఫర్ ది రాపిడ్ డయాగ్నొసిస్ ఆఫ్ బ్రెయిన్ ట్యూమర్ యూజింగ్ ట్రెడిషనల్ మెషిన్ లెర్నింగ్ అండ్ డి లెర్నింగ్ మెథడ్స్ అనే అంశంపై సమర్పించిన థిస్ ఇస్ కు పీహెచ్డీ డిగ్రీ ప్రధానం చేసినట్లు ఇ .సి .ఇ. విభాగాధిపతి డాక్టర్ జగదీష్ బాబు తెలిపారు. రీసెర్చ్‌లో తక్కువ ఖర్చుతో త్వరితగతిన బ్రెయిన్ ట్యూమర్లను ప్రాథమిక స్థాయిలో ఎంత పరిమాణంలో ఉన్నది మెదడులో ఏ ప్రాంతంలో ఉన్నదో కచ్చితంగా నిర్ధారించి తగు చికిత్సలను త్వరితగతిన రోగికి అందజేయవచ్చునని జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

జాతీయరహదారిపై లారీ బోల్తా

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం అనంతపురం అమరావతి జాతీయ రహదారిపై రాయచూర్ నుంచి విశాఖపట్నం సున్నం లోడుతో వెళుతున్న లారీ పల్టీ కొట్టడం జరిగింది. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో లారీకి బర్రె అడ్డం రావడంతో బర్రెను తప్పించబోయి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. కంభం యుటర్న్ వద్ద వందల సంఖ్యలో ఆక్సిడెంట్లు జరుగుతున్న హైవే అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. హైవే అధికారులు స్పందించి ప్రమా దాలు జరగకుండా నివారించాలని ప్రజల కోరుతున్నారు.

జన్మదిన వేడుకల్లో మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం జముకులదిన్నె మర్రి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్శి గడియారస్తంభం నుండి భారీ ర్యాలీగా జముకులదిన్నె చేరారు. శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ర్యాలీలో పాల్గొన్నారు. రాజంపల్లిలో జముకులదిన్నెలో సత్యనారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించి జన్మదిన కేకును కట్ చేశారు. శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కి గజమాలతో స్వాగతం పలికారు. సత్యనారాయణ గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్, కుమ్మితం అంజిరెడ్డి కొరివి మునలయ్య, సచివాలయ కన్వీనర్ రాజంపల్లి సర్పంచ్ విజయకుమార్, గోపు ఎర్రయ్య, కేసరి రాంభూపాల్‌రెడ్డి, షేక్ అమీన్ భాష, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

- అద్భుతమైన పుస్తకం 'చీకటి నుండి వెలుతురులోకి'
- ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నల్లూరి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : మూఢనమ్మకాల నుండి బయటపడటానికి అద్భుతమైన సాధనం చీకటి నుండి వెలుగులోకి పుస్తకం అని ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో శనివారం హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య రచించిన చీకటి నుండి వెలుగులోకి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పుస్తకాన్ని ఎపి ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)పుస్తక అవిష్కరణ చేశారు. పుస్తకాన్ని సమీక్ష చేసిన "నరసం "అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ పలుఅంశాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు, పత్రికలకు వెంకటసుబ్బయ్య గారు వ్రాసిన లేఖలను పుస్తకరూపంలో తీసుకరావటం గొప్ప ప్రయోగమని, ఎప్పటికపుడు సమాజ ములో జరుగుతున్న పలు అంశాలను అనగా సమాజంలో బాబాలుచేస్తున్నమోసాలు, మూఢనమ్మకాల పేరుతొ ప్రజలు తమ ధనమాన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, బాబాలను ప్రభుత్వాలే పెంచి పోషిస్తున్నారని చక్కగా వివరించాడని అరుణ చెప్పారు. ముఖ్యంగా ఇలాంటి పుస్తకం విద్యార్థులకు చేర్చాల్సిన అవసరం ఉందని,చదువుకున్నవారిలో ఎక్కువగా మూఢ నమ్మకాలు ఉన్నాయని, దానికి కారణం వారిలో శాస్త్రీయ దృక్పదం లేకపోవటమే అని, ఇలాంటి పుస్తకం చదివితే వారిలో పెద్దమార్పువస్తుందని స్పష్టం చెసారు. అవిష్కరణ కర్త అన్న నల్లూరి వేంకటేశ్వరులు మాట్లాడుతూ ఇలాంటిపుస్తకాలు ఎక్కువగా రావాలని, తద్వారా సమాజంలొ మూఢ నమ్మకాలు త్వరగాపోతాయని, అందరం మూఢ నమ్మకాలను వదులు కోవాలని విజ్ఞప్తి చేశారు. పుస్తక రచయిత నార్నెవెంకట సుబ్బయ్య మాట్లడుతూ తాను ప్రజలను చైతన్యపరచేందుకు కొన్ని సంవత్సరాలుగా పత్రికలకు లేఖలువ్రాస్తున్నానని వాటిని పుస్తకరూపంగా తీసుకొచ్చానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఇంకా చుంచు శేషయ్య, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారవు మాట్లాడారు. ఈ సమావేశంలో రచయిత నాగభైరవ ఆదినారాయణ, రిటైర్డ్ జడ్జి నాగేశ్వరరావు, లలితకుమారి, జైభీం వెంకటరావు, రాఘవరావు, హేతువాద సంఘ జిల్లాఅధ్యక్షుడు మొఘల్ కాలేషా బేగ్, ఉపాధ్యక్షుడు మాచర్ల రావు, నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలని వామపక్షాల ఆందోళన

విశాలాంధ్ర-రేపల్లె : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎం ఎల్) పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఇసుకపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ ప్రజలపై వివిధ పేరులతో విద్యుత్ భారాలను వేయటం దారుణం అన్నారు. ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకుషాక్ కొట్టిందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యుత్ వాడుకున్న బిల్లు కంటే వివిధరూపాల్లో వేసిన చార్జీలు అధికంగా ఉన్నాయని విమర్శించారు. ఫిక్సుడ్ చార్జి, కస్టమర్ చార్జి, ట్రూ అప్ చార్జీ, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై విపరీతమైన భారాల వేశారని మండిపడ్డారు. విద్యుత్ అక్రమ చార్జీలు వేసి ప్రజల్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు అన్యాయం చేస్తున్నరని అన్నారు. ప్రజల కళ్ళుగప్పి 2014 నుండి వాడుకున్న బిల్లులు కట్టినప్పటికి మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల నెత్తిన తాజాగా రూ. 6000 కోట్ల భారం వేశారని తెలిపారు. నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీలు మోపారని అన్నారు. ఈ నెల బిల్లులో 2014 వ సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్ కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు యూనిట్ కు 40 పైసలు కలిపి మొత్తం యూనిట్లుకు 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ వేశారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతినెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచటానికి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. విద్యుత్తు రంగాన్ని అదాని కంపెనీలకు కట్టబెడుతున్నారని దానిలో భాగమే మన రాష్ట్రంలో 35 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే విద్యుత్తు మొత్తం తయారు చేసే ఒప్పందాన్ని ఆదానికి కట్టబెట్టారని తెలిపారు. విదేశాల నుండి బొగ్గు సరఫరా చేసేది బొగ్గు రవాణా చేసేది ఆదానే ఓడరేవులేనని, ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీ ఆదానీ ప్రారంభించారని చెప్పారు. ఇలా విద్యుత్తు రంగం మొత్తాన్ని ఆదాని గుప్పెట్లోకి వెళ్ళిపోతుందని ప్రభుత్వాలు ఆదానికి, కార్పొరేట్లకు దోచి పెడుతున్నాయని, ప్రజల జేబులు ఖాళీ చేసే పనిలో పనిగా పాలకులు,కార్పొరేటు శక్తులు జేబులు నింపుకుంటున్నాయని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లతో కుమ్మక్కై రెండు లేదా మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్తును బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలు కొంటున్నారని తెలిపారు. రాబోయే కాలంలో సర్దుబాటు చార్జీల విధానం రద్దు కావాలని, ట్రూ అప్ చార్జీలు వసూలు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తునా రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పేర్లతో ప్రజలపై భారాల వేయడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి. నాగాంజనేయులు సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు సీపీఎం జి.దానియేలు, సీపీఐ (ఎంఎల్) ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.